మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక



హరిత నిధి ప్రాజెక్టుల్లో
## స్పీడ్ పెంచండి
- దేవాదయ శాఖ మంత్రి కొండ సురేఖ

3

సంపుటి : 01 | సంచిక : 167 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం, 16 మే 2026 | పేజీలు : 4



# గూడులేని ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందిస్తాం

- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ
- జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం
- జాయింట్ సర్వేతో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మ గౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీకని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరంతరం కొనసాగించే ప్రక్రియగా చేపట్టిందన్నారు. గూడులేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు సమకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని స్పష్టం చేశారు. రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా శుక్రవారం హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు, హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

2



3 లో

## విద్యారంగానికి సర్కారు పెద్దపీట : కడియం

పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీలో
## ఎంపీ కావ్యకు చోటు



2 లో

wanted
విలేకరులు కావలెను

మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

మన చౌరాస్తా
The Complete News way




## గూడులేని ప్రతి కుటుంబానికి

# సొంత ఇల్లు అందిస్తాం

- ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ
- జూన్ 2న ఆదిలాబాద్ నుంచి రెండో విడత ప్రారంభం
- జాయింట్ సర్వేతో భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది వారి ఆత్మ గౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీకని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంతరెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరును నిరంతరం కొనసాగించే ప్రక్రియగా చేపట్టిందన్నారు. గూడులేని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు సమకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇవ్వని విధంగా ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో (వంద శాతం సబ్సిడీతో) పేదల ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టి తెలంగాణా ప్రభుత్వం దేశానికి తలమానికంగా నిలిచిందన్నారు. రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా శుక్రవారం హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు, హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఖమ్మం ఇన్ ఛార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు దాసరి అనసూయ సీతక్క, కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్, పార్లమెంటు సభ్యులు వేం నరేందర్ రెడ్డి, పి.బలరాం నాయక్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరును విజయవంతంగా పూర్తి చేసి లక్షలాది పేద కుటుంబాల సొంత ఇంటి కలలను నెరవేర్చామని తెలిపారు. 3 లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేయగా, దాదాపు 2.90 లక్షల వరకు గ్రౌండింగ్ కాగా, ఇందులో ఇప్పటికే సుమారు 50 వేల గృహ ప్రవేశాలు కూడా జరిగాయని, అలాగే మరో రెండు లక్షలకు పైగా ఇండ్ల నిర్మాణం పనులు వివిధ దశల్లో ఉన్నాయని మరో రెండు నెలల్లో పూర్తి అవుతాయని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయగా , ఐటిడిఎ ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు అదనంగా ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. వచ్చే నెల రెండో తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడత ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఇది ఇంతటితో ఆగిపోదని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వరకు మూడవ, నాలుగవ విడతలుగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇరవై వేల వరకు ప్రభుత్వం నుంచి సహాయం పొందిన వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పైలట్ గ్రామాల్లో ఆరువందలకు పైగా చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇండ్లను నిర్మించిన వారి బిల్లులను క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదవాడు తాను నివశిస్తున్న పూరి గుడిసె స్థానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే , తమ ల్యాండ్ అంటూ ఫారెస్ట్ అధికారులు గానీ, సింగరేణి యాజమాన్యం కానీ అడ్డుపడొద్దని చెప్పారు. ఇండ్ల బేస్ మెంట్ కోసం చెరువులు, కుంటల నుంచి మట్టిని తరలిస్తే రెవెన్యూ, పోలీసు అడ్డు చెప్పకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నుంచి పేదల కోసం భూములను సేకరించి పట్టాలిచ్చారనీ , ఇందులో ఇంకా కొంత భూమి మిగిలే ఉందని దీనిని గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.

ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, రెవెన్యూ విభాగానికి సంబంధించి క్షేత్ర స్థాయిలోని స్థితిగతులపై ప్రజాప్రతినిధుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోడానికి, ఆయా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించే చర్యలు తీసుకునే క్రమంలోనే సమావేశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజా ప్రతినిధుల సూచనలకు అనుగుణంగా వచ్చే నెలలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ ఇండ్ల 2 విడత కార్యక్రమంలో అవసరమైన మార్పులు చేర్పులు చేస్తామన్నారు. ముఖ్యంగా ఈ నెలాఖరుకల్లా వివిధ నిర్మాణ దశల్లో ఉన్న 2 బిహెచ్ కె ఇండ్లన్నిటికీ లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. ఈ విషయంలో ఎటువంటి రాజీ పడకుండా, పూర్తి పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకే లబ్ధి చేకూరేలా చూడాలని స్పష్టం చేసారు. డబుల్ బెడ్ రూం కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలైన విద్యుత్, మంచినీరు, డ్రైనేజి వంటి వాటి పనులను వెంటనే పూర్తి చేయాలని, నిర్మాణంలో ఉన్న కాలనీల్లో టవర్ ను యూనిట్ గా తీసుకుని , లబ్ధిదారుల అసోసియేషన్ ల ద్వారా పనులు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను వీలైనంత వరకు సమీప ప్రాంతాల్లోనే అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.

రాష్ట్రంలో ప్రధానంగా ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఎక్కువ మొత్తంలో అటవీభూములున్నాయని, రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాల మధ్య చాలా సరిహద్దు వివాదాలు ఉన్నాయని మంత్రి గారు అన్నారు. రెండు విభాగాలు జాయింట్ సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. దీంతో పాటు పట్టా భూములు, రెవెన్యూ, ఫారెస్టు మధ్య కూడా వివాదాలు ఉన్నాయని ప్రభుత్వం ఇటీవల కొనుగోలు చేసిన రోవర్స్ తో సర్వే నిర్వహించి భూ వివాదాలకు ముగింపు పలకాలని ఆదేశించారు.

ఈ సమావేశాల్లో హౌసింగ్ సెక్రటరీ శ్రీ వి.పి. గౌతం, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజి శ్రీ రాజీవ్ గాంధీ, ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీలో

# ఎంపీ కడియం కావ్యకు చోటు



**వరంగల్, మన చౌరాస్తా:** దేశవ్యాప్తంగా మహిళల హక్కులు, సంక్షేమం, సాధికారతకు సంబంధించిన అంశాలపై కీలక సూచనలు చేసే పార్లమెంటరీ మహిళా సాధికారత స్థాయి కమిటీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సభ్యురాలిగా నియమితులయ్యారు. లోక్‌సభ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కమిటీకి సీనియర్ పార్లమెంటేరియన్ పురందేశ్వరి అధ్యక్షత వహించనున్నారు. లోక్‌సభ, రాజ్యసభలకు చెందిన మహిళా ఎంపీలు సభ్యులుగా కొనసాగనున్నారు. మహిళల భద్రత, విద్య, ఆర్థిక స్వావలంబన, ఉద్యోగావకాశాలు, లింగ సమానత్వం, సామాజిక రక్షణ తదితర అంశాలపై కమిటీ అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి సూచనలు చేయనుంది. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ మహిళల సాధికారత, భద్రత, ఆర్థిక పురోగతికి సంబంధించిన అంశాలను కమిటీలో బలంగా ప్రస్తావిస్తానన్నారు. తెలంగాణ, ముఖ్యంగా వరంగల్ ప్రాంత మహిళల సమస్యలను జాతీయ స్థాయిలో ప్రస్తావించే అవకాశం లభించడం ఆనందంగా ఉందని తెలిపారు.



## దివ్యాంగుల పునరావాస కేంద్రంలో అన్నదానం

**రఘునాథపల్లి, మన చౌరాస్తా:** నవభారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్‌హుడ్ సెంటర్ (దివ్యాంగుల పునరావాస కేంద్రం)లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కోమల్ల గ్రామానికి చెందిన కట్కూరి వసంత కుమారుడు అవినాష్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేంద్రంలోని దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా కట్కూరి వసంత మాట్లాడుతూ దివ్యాంగులకు భోజనం వడ్డించే అవకాశం రావడం తన అదృష్టమని, ఈ సేవా కార్యక్రమం ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో కేంద్ర ప్రతినిధులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆధునిక సదుపాయాలతో వాటర్ ప్లాంట్

### – వంగర సర్పంచ్ గజ్జల సృజన రమేష్

జనగామ, మన చౌరస్తా: వంగర గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు నూతన వాటర్ ప్లాంట్ గది నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యానికి శుద్ధి చేసిన తాగునీరు ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ బాధ్యతగా ఆధునిక సదుపాయాలతో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉల్లాల రమేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హరిత నిధి ప్రాజెక్టుల్లో స్పీడ్ పెంచండి

## – మంత్రి కొండా సురేఖ




**వరంగల్, మన చౌరాస్తా :** హరిత నిధి 7వ రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన జరిగింది. గతంలో మంజూరైన ప్రాజెక్టుల అమలు పురోగతిని సమీక్షించిన మంత్రి పలు కొత్త ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. నర్సరీల ఏర్పాటు, అర్బన్ పార్కుల అభివృద్ధి, అటవీ సంరక్షణ, పరిశోధనలు, శిక్షణా కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన, ఎకోటూరిజం అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమావేశంలో ఆమోదం పొందాయి. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణకు హరిత నిధి కీలక వేదికగా పనిచేస్తోందన్నారు. అడవుల సంరక్షణతో పాటు పట్టణాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. మంజూరైన ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



# ముత్తారం, గట్లనర్సింగాపూర్ రహదారికి రూ.3.74 కోట్ల సాంక్షన్

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా:** భీమదేవరపల్లి మండల ప్రజలు ఎదురుచూస్తున్న ముత్తారం-గట్లనర్సింగాపూర్ ఎక్స్‌రోడ్ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.74 కోట్ల నిధులు మంజూరు చేసింది. లంబాడితండా మీదుగా బీటీ రోడ్డు నిర్మాణం జరగనుంది. మొత్తం 3.77 కిలోమీటర్ల పొడవుతో నిర్మించనున్న ఈ రహదారి పనులను ధరణి కన్స్ట్రక్షన్స్ సంస్థ చేపట్టనుంది. ప్రస్తుతం ఈ ప్రాంత ప్రజలు రహదారి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుండడంతో విద్యార్థులు, రైతులు రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కొత్త బీటీ రోడ్డు నిర్మాణంతో గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# టెన్త్ స్టూడెంట్‌కు సన్మానం

**లింగాల ఘణపురం, మన చౌరాస్తా :** పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన చీటూరు గ్రామానికి చెందిన గోలి ఉమారాణిని గురువారం ఘనంగా సన్మానించారు. చిటూరు జడ్పీహెచ్ఎస్లో చదువుతున్న ఆమె 600 మార్కులకు గాను 542 మార్కులు సాధించి ప్రతిభ చాటుకుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అయితా నరసింహులు, గ్రామ సర్పంచ్ బర్ల గణేష్, ఉపాధ్యాయులు కలిసి విద్యార్థినిని అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కృషి చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

# నీట్ పేపర్ లీక్‌పై ఎస్ఎఫ్ఐ నిరసన

**జనగామ, మన చౌరాస్తా:** నీట్ యూజీ పరీక్ష పేపర్ లీక్ ఘటనపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ మాట్లాడుతూ పరీక్ష రద్దుతో 22 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌టీఏను రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వాలకే మెడికల్ ప్రవేశ పరీక్షలు నిర్వహించే అధికారం ఇవ్వాలని కోరారు.







# కష్టపడి చదివి జాబ్స్ కొట్టాలి

## – జనగామ ఏఎంసీ చైర్మన్ శివరాజ్ యాదవ్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ ప్రాంగణంలో సావిత్రి భాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్మీ, నేవీ, వాయుసేన కానిస్టేబుల్ నియామకాల కోసం ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానుక శివరాజ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని సూచించారు. కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. జనగామ జేఏసీ చైర్మన్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ యువత దురలవాట్లు విడిచి సానుకూల దృక్పథంతో లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. మాజీ సైనికుడు మాంద్ర కుమార్ మాట్లాడుతూ నాలుగు నెలల శిక్షణను క్రమశిక్షణతో పూర్తి చేసి ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ జెరిపోతుల పరశురామ్, డాక్టర్ బక్క ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.







# మక్కల తరలింపునకు లారీలు ఏర్పాటు చేయండి

## – కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నెల్లుట్ల గ్రామంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఇప్పటికే 3 వేల బస్తాల ధాన్యం తూకం వేసి సిద్ధంగా ఉన్నప్పటికీ లారీల కొరతతో రవాణా ఆలస్యం అవుతోందని రైతులు తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే అదనపు లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.

**విద్యా రంగానికి పెద్దపీట..**

లింగాల ఘణపురం మోడల్ స్కూల్‌లో అసంపూర్తిగా ఉన్న హాస్టల్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. అలాగే బండ్లగూడెం కస్తూరిబా గాంధీ పాఠశాలలో రూ.42 లక్షలతో అదనపు తరగతి గదులు, టాయిలెట్ బ్లాకుల నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. తన రెండు సంవత్సరాల పదవీకాలంలో విద్యారంగానికి రూ.219 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు.

మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక
శనివారం, 16 మే 2026
Mana Chourasta






Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**